క్లుప్తంగా

స్త్రీలకు హక్కులు కల్పించిన మహనీయుడు.. అంబేడ్కర్

● ఏపీ ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్



సమావేశంలో మాట్లాడుతున్న ఏపీ ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్‌ప్రసాద్

ఒంగోలు సెంట్రల్: భారత రాజ్యాంగంలో మహిళలకు అనేక హక్కులు కల్పించిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని ఏపీ ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ అన్నారు. దళిత సంఘాల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు చప్పిడి వెంగళరావు అధ్యక్షతన ఆదివారం రాత్రి స్థానిక అంబేడ్కర్ భవన్‌లో దళిత బహుజన సంఘాల అంబేడ్కర్‌వాదుల సభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏపీ ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా సమన్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం అనే నాలుగు అంశాలపై స్త్రీలకు హక్కులు కల్పించారని అన్నారు. గతంలో మనువాదుల పేరున మహిళల స్వేచ్ఛను హరించారన్నారు.

స్త్రీలకు స్వేచ్ఛ లేదు, సమానత్వం లేదు, భూమి మీద వాటా లేదు, చదువుకునే అవకాశం లేదు, రాజకీయంలో పాల్గొనే అవకాశం లేదని చెప్పారు. దేశంలో స్త్రీ విదేశాలకు వెళ్తూ, ఉద్యోగాలు చేస్తూ, ఆస్తి సంపాదించుకునే విధంగా అంబేడ్కర్ హక్కులు కల్పించారన్నారు. చప్పిడి వెంగళరావు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్‌గా నీతి, నిజాయితీ కలిగిన వ్యక్తిని నియమించి ఎంతో మేలు చేశారని అన్నారు. విక్టర్ ప్రసాద్ సారథ్యంలో దళిత సోదరులు అనేక సమస్యలు పరిష్కరించుకోగలిగారని చెప్పారు. మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు దాసరి శివాజీ, దళిత కళామండలి రాష్ట్ర కన్వీనర్ చిట్టిమాల సంపత్‌కుమార్, అంబేడ్కర్‌వాది కంకణాల అంజనేయులు, గిరిజన ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గంటా సుబ్బారావు, మాలభేరి వ్యవస్థాపక అధ్యక్షుడు బొల్లిపల్లి జోనికుమారి, బీసీ ఐక్యవేదిక బాధ్యులు, న్యాయవాది జాజుల శ్రీనివాసరావు అంబేడ్కర్ మహిళల అభ్యున్నతికి, దేశ ఉన్నతికి చేసిన కృషిని కొనియాడారు. ముందుగా కబాడీపాలెం సర్కిల్‌లో అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. అనంతరం కబాడీపాలెం నుంచి భారీ ర్యాలీ నిర్వహించారు. కోలా హోటల్ ఎదురుగా, హెచ్‌సీఎం పాఠశాల వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



ఈతముక్కల గ్రామంలో నిర్మించిన సచివాలయ భవనం



ఈతముక్కల-1 రైతు భరోసా కేంద్రం



జగనన్న పాల వెల్లువ భవనం

ఈతరం గ్రామం..ఈతముక్కల

● వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో సకల సౌకర్యాలు
● రూ.10.67 కోట్లతో రోడ్లు, భవనాలు
● రూ.49.77 కోట్లతో సంక్షేమ పథకాలు
● నేడు ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, కలెక్టర్ దినేష్‌కుమార్ చేతుల మీదుగా ప్రారంభం కానున్న రోడ్లు, భవనాలు



హెల్త్ క్లినిక్ సెంటర్

కొత్తపట్నం: రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మండలంలోని ఈతముక్కల గ్రామం రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. అధునాతన భవనాలు, రోడ్లతో అభివృద్ధి చెంది ఆదర్శ గ్రామంగా నిలుస్తోంది. గత టీడీపీ ప్రభుత్వంలో కంటే పది రెట్లు అదనంగా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయడంతో గ్రామంలో సకల సౌకర్యాలు ఏర్పడ్డాయి. ఎన్నో ఏళ్ల నుంచి వెంటాడుతున్న సమస్యలు సైతం పరిష్కారమై గ్రామం కళకళలాడుతోంది. స్థానిక ఎంపీటీసీ సభ్యుడు, జిల్లా అగ్రికల్చర్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ ఆళ్ల రవీంద్రరెడ్డి, సర్పంచ్ మేడికొండ సునీత ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ప్రభుత్వం కేటాయించిన నిధులతో అభివృద్ధి పనులు పూర్తి చేయించారు. మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి ప్రోత్సాహంతో ఈతముక్కల గ్రామం అభివృద్ధికి అవసరమైన నిధులు రాబట్టుకుని అభివృద్ధికి తోడ్పడ్డారు. వచ్చిన నిధులు వెనక్కుపోకుండా సకాలంలో అతి తక్కువ సమయంలో పనులు పూర్తి చేయించి అభినందనలు అందుకుంటున్నారు. గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ క్లినిక్ సెంటర్లు, జగనన్న పాల వెల్లువ మహిళా డెయిరీ భవనాలకు స్థలం లేక ఇబ్బంది పడుతుంటే ఆళ్ల రవీంద్రరెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వెంకారెడ్డి సతీమణి తారావమ్మ బంధువులతో మాట్లాడి భవనాలకు స్థలాలు ఇచ్చే విధంగా కృషి చేశారు. అదేవిధంగా గ్రామ సచివాలయం-2, రైతు భరోసా కేంద్రం, హెల్త్ క్లినిక్ సెంటర్‌కు కూడా స్థలం లేకపోతే.. ప్రభుత్వ స్థలం ఆక్రమించుకున్న కొంత మందికి నచ్చజెప్పి వారిని ఖాళీ చేయించి భవనాలు పూర్తి చేయించారు.

రూ.10.67 కోట్లతో భవనాలు పూర్తి...

రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రెండు గ్రామ సచివాలయాల భవనాలను రూ.87.20 లక్షలతో పూర్తి చేశారు. అదేవిధంగా రెండు రైతు భరోసా కేంద్రాల భవనాలను రూ.47.92 లక్షలతో నిర్మించారు. వైఎస్సార్ ఆరోగ్య ఉపకేంద్రం భవనాన్ని రూ.20.80 లక్షలతో, బల్క్ మిల్క్ సెంటర్ పాల కేంద్రం భవనాన్ని రూ.17.50 లక్షలతో, షాదీఖానా భవనాన్ని రూ.35 లక్షలతో, సామాజిక భవనం, కళా మందిరాన్ని రూ.9.50 లక్షలతో, వీవర్స్ వృత్తి నైపుణ్య భవనాన్ని రూ.27 లక్షలతో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కాంపౌండ్ వాల్, రోడ్డును రూ.25 లక్షలతో పూర్తి చేశారు. నాడు-నేడు కార్యక్రమం కింద పాఠశాలల అభివృద్ధి, అదనపు తరగతి గదులు, విద్యార్థులకు మెటీరియల్‌కు రూ.3.75 కోట్లు వెచ్చించారు. గ్రావెల్ రోడ్లు, సీసీ రోడ్లను రూ.4.23 కోట్లతో నిర్మించారు.

49,77,98,367 రూపాయలతో సంక్షేమ పథకాలు...

రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పేద కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలకు ఈతముక్కల గ్రామంలో 49,77,98,367 రూపాయలు ఖర్చు చేశారు. గ్రామంలోని రెండు సచివాలయాల పరిధిలోని పథకాల లబ్ధిదారుల అకౌంట్లకు నేరుగా నగదు జమ చేశారు. జగనన్న అమ్మ ఒడి, జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన, వైఎస్సార్ రైతు భరోసా, వైఎస్సార్ పింఛన్ కానుక, వైఎస్సార్ ఆరోగ్య శ్రీ, వైఎస్సార్ వాహన మిత్ర, పరోక్షంగా ఇంటి స్థలాలు, జగనన్న విద్యా కానుక, జగనన్న తోడు, ట్యాబ్‌ల పంపిణీ, వైఎస్సార్ క్రాంతి వెలుగు, ఇంటింటికి రేషన్, తదితర మొత్తం 33 రకాల సంక్షేమ పథకాలకు కలుపుకుని గ్రామంలోని 927 మంది లబ్ధిదారులకు రూ.49,77,98,367 నగదును నేరుగా వారి అకౌంట్లకు జమ చేశారు. పేద కుటుంబాలకు సంక్షేమ పథకాలు, గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయడంతో ప్రస్తుతం ఆదర్శ గ్రామంగా ఈతముక్కల కళకళలాడుతోంది. నేడు రోడ్లు, భవనాలను ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, కలెక్టర్ దినేష్‌కుమార్ చేతుల మీదుగా ప్రారంభిస్తుండటంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నా రాజకీయ జీవితంలో ఒక గ్రామానికి ఇన్ని నిధులు ఎప్పుడూ రాలేదు :



నేను 30 ఏళ్ల నుంచి రాజకీయాల్లో ఉన్నాను. ఇదే గ్రామానికి నా భార్య నాగలక్ష్మి ఎంపీటీసీగా ఉన్నారు. నేను గత రెండు పర్యాయాలుగా ఎంపీటీసీగా ఉన్నాను. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత నాలుగున్నర సంవత్సరాల్లో ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి ప్రోత్సాహంతో గ్రామంలో భారీగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశాం. 927 మంది లబ్ధిదారులకు రూ.49,77,98,367 నగదును పథకాల రూపంలో వారి అకౌంట్లలో జమ చేశాం. రూ.10.67 కోట్లతో అభివృద్ధి భవనాలు, సీసీ రోడ్లు, గ్రావెల్ రోడ్లు పూర్తి చేయించాం. నా రాజకీయ జీవితంలో గతంలో ఎన్నడూ ఒక గ్రామంలో ఈ స్థాయిలో లబ్ధి జరగలేదు.

– ఆళ్ల రవీంద్రరెడ్డి, జిల్లా అగ్రికల్చర్ అడ్వైజరీ బోర్డు చైర్మన్, ఈతముక్కల ఎంపీటీసీ సభ్యుడు

మా గ్రామం ఎంతో అందంగా ఉంది :



వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత మా గ్రామం ఎంతో అభివృద్ధి చెందింది. సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ క్లినిక్ సెంటర్లు, పాల కేంద్రాలు.. అన్నీ మా ఇళ్లకు దగ్గరలో నిర్మించి ప్రజలకు సేవలు అందిస్తుండటంతో అందరూ ఎంతో సంతోషంగా ఉన్నారు. అంతేగాకుండా సంక్షేమ పథకాలు కూడా గ్రామంలో అర్హులందరికీ రావడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. మా గ్రామం మొత్తం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డికి రుణపడి ఉంటుంది.

– మేడికొండ సునీత, సర్పంచ్, ఈతముక్కల

వైఎస్సార్ సీపీలోకి 20 కుటుంబాలు



వైఎస్సార్ సీపీలో చేరిన వారితో మంత్రి మేరుగు నాగార్జున, మండల నాయకులు

● జనసేన, టీడీపీ నుంచి చేరిన వారికి వైఎస్సార్ సీపీ కండువాలు వేసి ఆహ్వానించిన మంత్రి మేరుగు నాగార్జున

నాగులుప్పలపాడు: మండలంలోని చదలవాడ గ్రామంలో జనసేన, టీడీపీకి చెందిన 20 కుటుంబాల నాయకులు ఆయా పార్టీలను వీడి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి, వైఎస్సార్ సీపీ సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్‌చార్జి మేరుగు నాగార్జున సమక్షంలో ఆదివారం సాయంత్రం వైఎస్సార్ సీపీలో చేరారు. జనసేన మండల కార్యదర్శి దాసరి నాగరాజు, టీడీపీ మండల నాయకుడు బోయిడి చిరంజీవి వారి అనుచరులైన సుమారు 50 మంది నాయకులు, కార్యకర్తలతో కలిసి వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి మంత్రి మేరుగు నాగార్జున వైఎస్సార్ సీపీ కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మూరి కనకారావు, వైఎస్సార్ సీపీ నాయకుడు నలమలపు కృష్ణారెడ్డి, ఏఎంసీ చైర్మన్ మారెళ్ల బంగారుబాబు, మండల కన్వీనర్ పోలవరపు శ్రీమన్నారాయణ, చదలవాడ గ్రామ ఉప సర్పంచ్ కోడె సుబ్బారావు, గుడూరి రాంబాబు, నాయకులు పాల్గొన్నారు.

జనసేన, టీడీపీకి ఎదురుదెబ్బ...

టీడీపీ, జనసేన పొత్తులో భాగంగా ఉమ్మడి అభ్యర్థిగా సంతనూతలపాడు నియోజకవర్గానికి బీఎన్ విజయకుమార్‌ను ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ రెండు పార్టీలు ఉమ్మడి కార్యాచరణలో భాగంగా జనసేన ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం బీఎన్ విజయకుమార్ నాగులుప్పలపాడు నుంచి చదలవాడ వరకు పెద్ద ఎత్తున పాదయాత్ర చేపట్టాలని చూశారు. ఈ కార్యక్రమానికి జనసేనలోని ఓ వర్గం దూరంగా ఉండిపోయింది. దీనికితోడు జనసేన పిలుపునిచ్చిన ఈ కార్యక్రమానికి టీడీపీ నుంచి స్పందన కరువైంది. నాయకులెవరూ హాజరుకాకపోవడంతో ఎంతో ఆర్భాటంగా ప్రారంభించిన పాదయాత్ర ఫెయిలైంది. దీనికితోడు చదలవాడలో జనసేనకి చెందిన మండల కార్యదర్శి దాసరి నాగరాజు తన అనుచరులతో వైఎస్సార్ సీపీలో చేరడంతో పెద్ద ఎదురు దెబ్బ తగిలినట్లయింది.

కార్యకర్తలకు అండగా ఉంటా...

వైఎస్సార్ సీపీని నమ్ముకున్న ప్రతి కార్యకర్తకు తాను అండగా ఉంటానని మంత్రి మేరుగు నాగార్జున అన్నారు. ఆదివారం రాత్రి నాగులుప్పలపాడు మండలం చవటపాలెంలో ఏర్పాటు చేసిన పరిచయ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. భవిష్యత్ అంతా వైఎస్సార్ సీపీది, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనని అన్నారు. అందరం ఐక్యంగా పనిచేసి పార్టీ గెలుపునకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మారెళ్ల బంగారుబాబు, పార్టీ మండల కన్వీనర్ పోలవరపు శ్రీమన్నారాయణ, గ్రామ సర్పంచ్ కాట్రగడ్డ వనజ శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ మన్నే వెంకటేశ్వర్లు, నాయకులు కాట్రగడ్డ శ్రీనివాసరావు, షేక్ సల్మా, బక్కా ఆనంద్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

తిరుమల వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న మంత్రి మేరుగు



స్వామివారిని దర్శించుకున్న అనంతరం మంత్రి మేరుగు నాగార్జున, ప్రజాప్రతినిధులు, నాయకులు

చీమకుర్తి: జిల్లా ఇన్‌చార్జి మంత్రి, వైఎస్సార్ సీపీ సంతనూతలపాడు నియోజకవర్గ సమన్వయకర్త మేరుగు నాగార్జున ఆదివారం తిరుమలలో శ్రీ వెంకటేశ్వరస్వామివారిని దర్శించుకున్నారు. ఆయన వెంట వైఎస్సార్ సీపీ సంతనూతలపాడు మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి, సంతనూతలపాడు జెడ్పీటీసీ, ఎంపీపీ దుంపా రమణమ్మ, బీ విజయ, చీమకుర్తి జెడ్పీటీసీ వేమా శ్రీనివాసరావు, మద్దిపాడు మండల కన్వీనర్ మండవ అప్పారావు, ఇతర నాయకులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఏపీ ఉపాధ్యాయ జేఏసీ



కార్యక్రమంలో పాల్గొన్న జాలిరెడ్డి, తదితరులు

● వైఎస్సార్ టీఏ ఏపీ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు కేశవరపు జాలిరెడ్డి

ఒంగోలు: ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను శాంతియుతంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారమే లక్ష్యంగా ఏపీ ఉపాధ్యాయ జేఏసీ ఆవిర్భవించిందని వైఎస్సార్ టీఏ ఏపీ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు కేశవరపు జాలిరెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి స్థానిక ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలో పలు ఉపాధ్యాయ సంఘాలతో కలిసి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. పీఆర్‌టీయూ ఏపీ, వైఎస్సార్ టీచర్స్ అసోసియేషన్ ఏపీ, ఏపీ టీచర్స్‌గిల్డ్, హిందూ ఉపాధ్యాయ సంఘం, కేజీబీవీ ప్రిన్సిపాల్స్ అసోసియేషన్, కేజీబీవీ సీఆర్‌పీల అసోసియేషన్, 1998 ఉపాధ్యాయ సంఘం, 2008 ఉపాధ్యాయ సంఘం, మినిమం టైమ్ స్కేల్ ఉపాధ్యాయుల సంఘం, ఏపీ గవర్నమెంట్ ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయుల సంఘం, ఏపీ మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సంఘంతోపాటు పలు ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. జాలిరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను చర్చించుకుంటూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకుందామని అన్నారు. అనంతరం ప్రకాశం జిల్లా నూతన కమిటీని ఎంపిక చేశారు. జాలిరెడ్డి పరిశీలకునిగా వ్యవహరించగా, జిల్లా చైర్మన్‌గా మట్టిగుంట మహేశ్వరరావు (వైఎస్సార్ టీఏ ఏపీ) ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఆయనతోపాటు కమిటీని ఎంపిక చేశారు. సెక్రటరీ జనరల్‌గా ధన్యాసి చిరంజీవి (పీఆర్‌టీయూ), కోశాధికారిగా చనమాల ప్రభాకరరెడ్డి (ఏపీటీజీ), కో చైర్మన్‌లుగా నాదెండ్ల స్రవంతి (కేజీబీవీ ప్రిన్సిపాల్స్ అసోసియేషన్), పాలగడ సుబ్బారావు (హిందు ఉపాధ్యాయ సంఘం), పర్వతం రమణారెడ్డి (వైఎస్సార్ టీఏ), ఆర్.సతీష్ (పీఆర్‌టీయు), కె.రమేష్ (ఏపీటీజీ), వైస్ చైర్మన్‌లుగా కె.ఉషారాణి (పీఆర్‌టీయు), ఎన్.ఆదిలక్ష్మి (కేజీబీవీ), పి.శేషిరెడ్డి (వైఎస్సార్ టీఏ), ఎం.బాలిరెడ్డి (1998 డీఎస్సీ), ఎం.హనుమంతరావు (ఏపీ గవర్నమెంట్ ప్రైమరీ స్కూల్స్ టీచర్స్ అసోసియేషన్), డిప్యూటీ సెక్రటరీ జనరల్‌గా సైకం వెంకటరెడ్డి(వైఎస్సార్ టీఏ), సీహెచ్ రాధమ్మ (ఏపీజీపీఎస్), కె.వెంకటేశ్వర్లు (పీఆర్‌టీయూ), ఎం.అనూరాధ (కేజీబీవీ), ఎం.కేశవరెడ్డి (1998 డీఎస్సీ), ప్రచార కార్యదర్శిగా దేశాబత్తిన శ్రీనివాసులు, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా వి.అరుణ కుమారి, వై.కృష్ణప్రసాద్, వికాస్ వీరయ్య, కోడూరి వెంకట్రావు, అసిస్టెంట్ సెక్రటరీ జనరల్‌గా ఎస్.రవిశేఖర్‌రెడ్డి, ఎం.సుబ్బారావు, తదితరులను ఎంపిక చేశారు.

గ్రామాల అభివృద్ధే సీఎం జగన్ ధ్యేయం

● మంత్రి మేరుగు నాగార్జున



ఏడుగుండ్లపాడులో వెల్‌నెస్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న మంత్రి మేరుగు నాగార్జున, నాయకులు

మద్దిపాడు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నారని జిల్లా ఇన్‌చార్జి మంత్రి, వైఎస్సార్ సీపీ సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్‌చార్జి మేరుగు నాగార్జున అన్నారు. గ్రామంలోని ప్రతిఒక్కరికీ ఉపయోగపడేలా విద్య, వైద్యం, వ్యవసాయాన్ని ఆదుకోవడం ద్వారా అభివృద్ధి అంటే ఏంటో సీఎం చేసి చూపించారన్నారు. మద్దిపాడు మండలంలోని ఏడుగుండ్లపాడులో వెల్‌నెస్ సెంటర్ భవనాన్ని ఆదివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. వీఏఏల ద్వారా విత్తనం వేసిన దగ్గర నుంచి పంట అమ్ముకునేంత వరకు రైతులకు వెన్నుదన్నుగా ప్రభుత్వం నిలుస్తుందన్నారు. గతంలో గ్రామంలో రాత్రి సమయంలో వైద్యం అవసరమైతే ఇబ్బందులు ఎదుర్కొనేవారని, ఇప్పుడు ప్రతి గ్రామంలో వెల్‌నెస్ సెంటర్లు ఏర్పాటు చేసి వైద్యం అందుబాటులోకి తీసుకొచ్చారని తెలిపారు. గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు ప్రభుత్వాన్ని దరిచేర్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌కు దక్కుతుందన్నారు. ప్రజలకు నిజమైన గ్రామ స్వరాజ్యాన్ని సీఎం జగన్ పరిచయం చేశారని కొనియాడారు. ప్రజలు మరోమారు జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవాలని, అప్పుడే సంక్షేమ ఫలాలు ప్రజలకు నిరంతరంగా అందుతాయని తెలిపారు. సిద్ధం సభలకు వచ్చే అభిమానులను చూసి చంద్రబాబుకు మతి భ్రమించి అవాకులు చవాకులు పేలుతున్నారని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ నామరూపాలు లేకుండా పోతుందని, ఆ పార్టీలోని నాయకులు పార్టీ నుంచి వెళ్లిపోవడమే మేలని అన్నారు. ఇప్పటికే పొత్తులంటూ బీజేపీ వెంట పడిన చంద్రబాబుకు ఆ పార్టీ పెద్ద షాకే ఇచ్చిందని, ఆ లోటు పూడ్చుకోలేని పరిస్థితులలో చంద్రబాబు ఉన్నారని ఎద్దేవా చేశారు. దత్తపుత్రుడి పార్టీలో కూడా లుకలుకలు మొదలయ్యాయని అన్నారు. వచ్చే ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో వైఎస్సార్ సీపీని గెలిపించాలని ప్రజలను మంత్రి కోరారు. సంతనూతలపాడు నియోజకవర్గంలో మరోమారు వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేద్దామని అన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మండవ అప్పారావు, ప్రధాన కార్యదర్శి, ఎంపీటీసీ సభ్యుడు వాకా కోటిరెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి చుండూరి రవి, ఏఎంసీ చైర్మన్ మారెళ్ల బంగారుబాబు, జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బెజవాడ రాము, సీనియర్ నాయకులు తేళ్ల పుల్లారావు, గుడ్డపాతల రవి, గట్టినేని అయ్యన్న, వల్లంరెడ్డి బాలాంజనేయరెడ్డి ఎంపీటీసీ బొమ్మల దేవదాసు, గ్రామ నాయకులు రమేష్‌రెడ్డి, క్రాంతికుమార్, పలువురు పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

నేడు 6వ డివిజన్‌లో బాలినేని శచీదేవి పర్యటన

ఒంగోలు: స్థానిక 6వ డివిజన్‌లో ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి సతీమణి శచీదేవి, కోడలు శ్రీకావ్య సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించనున్నారు. ఆ మేరకు బాలినేని శ్రీనివాసరెడ్డి కార్యాలయం నుంచి ఆదివారం ప్రకటన విడుదల చేశారు. సాయంత్రం 4.30 గంటల నుంచి మహిళలతో మమేకం- స్త్రీశక్తితో శచీదేవి కార్యక్రమంలో భాగంగా ఈ పర్యటన నిర్వహిస్తారు. పార్టీ శ్రేణులు, అభిమానులు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

నేడు 5 డివిజన్లలో ఇళ్ల స్థలాల పంపిణీ కార్యక్రమం

ఒంగోలు: నగరంలోని 5 డివిజన్లలో ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి కార్యాలయం ఆదివారం రాత్రి ప్రకటించింది. ఉదయం 9.30 గంటలకు పులివెంకటరెడ్డికాలనీ ఒకటోలైను వద్ద, 10.30 గంటలకు 3వ డివిజన బలరాంకాలనీ సచివాలయం వద్ద, 11.30 గంటలకు 5వ డివిజన్ తిరుపతమ్మ గుడివద్ద, 12.30 గంటలకు 11, 13వ డివిజన్లకు సంబంధించి స్థానిక శారదాబాల కుటీర్ సచివాలయం వద్ద పత్రాల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని వివరించారు. ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి స్వయంగా రిజిస్ట్రేషన్ పత్రాలు పంపిణీ చేస్తారని, వైఎస్సార్ సీపీ కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, కన్వీనర్లు, గృహ సారథులు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

వైఎస్సార్ సీపీలోకి 70 కుటుంబాలు



బాలినేని ప్రణీత్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీ కండువాలు కప్పుకుంటున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు

● పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన యువనేత బాలినేని ప్రణీత్‌రెడ్డి

ఒంగోలు: టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలోకి 70 కుటుంబాలు చేరాయి. ఆదివారం స్థానిక గోపాల్‌నగర్‌లో వైఎస్సార్ సీపీ యువనేత బాలినేని ప్రణీత్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. వైఎస్సార్ సీపీలో చేరిన వారిలో టీడీపీ నాయకులు బేద శ్రీనివాసరావు, సుధాకర్, ఫయ్యాజ్, రియాజ్, నాని, కుమారి, వారి మిత్రబృందం ఉన్నారు. ఈ సందర్భంగా బాలినేని ప్రణీత్‌రెడ్డి మాట్లాడుతూ ఓటమి భయంతో టీడీపీ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. పేదలకు పట్టాలు దక్కడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి తన తండ్రి బాలినేని శ్రీనివాసరెడ్డికి రాజకీయ జీవితం ఇచ్చారని, నేడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి 25 వేల పట్టాలకు నిధులిచ్చి ఒంగోలు రాజకీయ చరిత్రలో వాసన్న చిరస్థాయిగా నిలిచేలా చేశారని అన్నారు. అందుకు జీవితాంతం వారికి రుణపడి ఉంటామన్నారు. తాము పార్టీని వీడుతున్నట్లు మీడియా తప్పుడు ప్రచారం చేస్తుంటే చాలా బాధవేసిందని, ఒకానొక దశలో అవసరం అయితే రాజకీయాలను అయితే మానుకోవాలనుకున్నాంగానీ, తాము మరో పార్టీలో చేరాలనే ఆలోచన కూడా రాలేదన్నారు. ఈ పార్టీ స్థాపించినప్పటి నుంచి ఇటుక ఇటుకలో తమ కుటుంబం పాత్ర ఉందన్నారు. అటువంటి తాము మరో పార్టీలోకి వెళతామనే ఊహే సరికాదన్నారు. ఇప్పటికి 5 సార్లు తన తండ్రిని గెలిపించారని, ఈ దఫా కూడా తన తండ్రిని గెలిపిస్తే వచ్చే దఫా ఎన్నికల్లో తాను రంగంలోకి దిగుతానని అన్నారు. అదంతా మీలాంటి మంచి మనస్సున్నవారి దయవల్లే సాధ్యపడుతుందని, మీకు ఎటువంటి అవసరం ఉన్నా అండగా ఉండేందుకు తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. బేద శ్రీనివాసరావు, తదితరులు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా అందుతున్న సంక్షేమ పథకాలు తమను ఆలోచింపజేశాయని, ఈ నేపథ్యంలోనే తాము వైఎస్సార్ సీపీలో చేరామని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ఎండేటి పద్మావతి రంగారావు, చల్లా తిరుమలరావు, చదలవాడ సత్యన్నారాయణ, సాంస్కృతిక విభాగం జోనల్ ఇన్‌చార్జి బొట్ల సుబ్బారావు, జమ్ము శ్రీకాంత్, పల్లపోలు మోహన్‌రావు, చింతలపూడి నాగబాబు, కొల్లూరి శ్రీనివాసరావు, కొల్లూరి నివాస్, మిరియం వెంకటేశ్వర్లు, ఎండేటి వెంకట్రావు, రావులపల్లి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు క్షమాపణ చెప్పాలి

● వైఎస్సార్ సీపీ సాంస్కృతిక విభాగం జోనల్ ఇన్‌చార్జి బొట్ల సుబ్బారావు



బొట్ల సుబ్బారావు

ఒంగోలు: టీడీపీ అధినేత చంద్రబాబు బీసీ పట్ల చులకనగా వ్యవహరించడాన్ని సహించమని, మర్యాదగా బీసీలకు ఆయన క్షమాపణ చెప్పాలని వైఎస్సార్ సీపీ సాంస్కృతిక విభాగం జోనల్ ఇన్‌చార్జి బొట్ల సుబ్బారావు డిమాండ్ చేశారు. ఆదివారం సాయంత్రం స్థానిక తన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. శుక్రవారం నెల్లూరులో జరిగిన కార్యక్రమంలో కనిగిరిలో చెల్లని వ్యక్తి కందుకూరు వస్తున్నారు, ఆయనేమన్నా బంగారమా, చెత్త అంటూ చంద్రబాబు వ్యాఖ్యానించడం తమ మనోభావాలను తీవ్రంగా కలచివేసిందన్నారు. టీడీపీకి ఆది నుంచి బీసీలు, యాదవులే పెద్ద పీఠగా నిలబడ్డారని, ఎప్పుడైతే బీసీలను విస్మరించడం ప్రారంభించిందో అప్పటి నుంచే ఆ పార్టీకి పతనం ప్రారంభమైందని అన్నారు. 2019 ఎన్నికల్లో ఉమ్మడి ప్రకాశం జిల్లాలో బీసీలకు ఒక్క సీటు కూడా టీడీపీ కేటాయించలేదని, కానీ, గత ఎన్నికల్లో ఒక సీటు కేటాయించిన వైఎస్సార్ సీపీ నేడు దానిని రెండు సీట్లకు పెంచిందని తెలిపారు. దీనిని జీర్ణించుకోలేక యాదవులపై అక్కసు వెళ్లగక్కుతూ చెత్త అంటూ చెత్త వాగుడు వాగితే సహించేదిలేదన్నారు. యాదవులను ఉద్దేశించి చంద్రబాబు మాట్లాడిన మాటలకు క్షమాపణ చెప్పాలని, లేని పక్షంలో యాదవులంతా సంయుక్తంగా అన్ని నియోజకవర్గాలలో టీడీపీకి తగిన గుణపాఠం చెబుతారని సుబ్బారావు హెచ్చరించారు.

మహిళా శక్తిని చాటుదాం : బాలినేని శచీదేవి



పర్యటనలో భాగంగా పాస్టర్ ఆశీర్వాదం పొందుతున్న బాలినేని శచీదేవి, శ్రీకావ్య, తదితరులు

ఒంగోలు: మహిళాశక్తిని చాటి అభివృద్ధికి బాటలు వేసుకుందామని స్థానిక ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి సతీమణి బాలినేని శచీదేవి పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక 43వ డివిజన్‌లో మహిళలతో మమేకం- స్త్రీశక్తితో శచీదేవి కార్యక్రమాన్ని కోడలు శ్రీకావ్యతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా శచీదేవి మాట్లాడుతూ మహిళాశక్తిని చాటాల్సిన అవసరం వచ్చిందన్నారు. అభివృద్ధి అంటే ఏమిటో, ఆపత్కాలంలో అండగా నిలిచింది ఎవరో ప్రజలందరికీ తెలుసన్నారు. అటువంటి వాసన్నకు అండగా ఉండి ఒంగోలును మరింతగా అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో 43వ డివిజన్ కార్పొరేటర్ కండే స్వాతి రమణయ్య యాదవ్, వైఎస్సార్ సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు తమ్మినేని మాధవి, సాహిత్య అకాడమీ డైరెక్టర్ బొప్పరాజు జ్యోతి, ఆల్దా చైర్మన్ కోసూరి రాధ, మాతాశిశు వైద్యశాల డైరెక్టర్ సాధం విజయలక్ష్మి, ఆగ్రోస్ కార్పొరేషన్ డైరెక్టర్ పురిణి ప్రభావతి, కార్పొరేటర్లు గోపిరెడ్డి గోపాల్‌రెడ్డి, వెన్నపూస కుమారి వెంకటేశ్వరరెడ్డి, తాడి కృష్ణలత, కోఆప్షన్ మెంబర్ రషీదా, హైమావతి, పుచ్చకాయల శ్రీలక్ష్మి, వాణి, అరుణ, రవణమ్మ, బత్తుల ప్రమీల, గృహలక్ష్మి, సేవాదళ్ నగర అధ్యక్షుడు వల్లెపు మురళి, ట్రేడ్ యూనియన్ నగర అధ్యక్షుడు పుచ్చకాయల గోవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.